# ఘనంగా యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మోడేం ఎల్లగౌడ్.



ఖానాపురం, ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం యువజన కాంగ్రెస్ పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడేం ఎల్లగౌడ్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ పార్టీ జెండాను రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు సామాజిక న్యాయం సమానత్వం మరియు ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తూ ప్రజల పక్షాన నిరంతరం నిలుస్తోందని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజాసేవే లక్ష్యంగా యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి యువతను ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెసరు రాణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్సా ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ సభ్యుడు గిరగాలి నరసయ్య, ప్రచార కార్యదర్శి వసునూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు ఇర్ఫాన్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని, పీఠాధిపతి కుసురుపాష



కాజీపేట, ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి) : విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇంటర్నేషనల్, టైక్వాండో అకాడమీ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'గిన్నిస్ వరల్డ్ రికార్డు మెగా అచీవ్‌మెంట్' కార్యక్రమంలో వరంగల్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నాడు.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో వేలాది మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో 1,212 మంది మాత్రమే తుది రౌండ్‌కు అర్హత సాధించారు. ఇందులో భాగంగా ప్రతి క్రీడాకారుడు 40 నిమిషాల పాటు నిరంతరాయంగా 'కిక్స్, పంచెస్' చేస్తూ తమ శారీరక దారాఢ్యన్ని, ప్రతిభను ప్రదర్శించాల్సి ఉంది. ఈ కఠినమైన పోటీలో వరంగల్ కొత్తవాడలోని గోల్డెన్ కిడ్స్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మహ్మద్ ఇర్ఫాన్ అత్యంత ప్రతిభ కనబరిచి గిన్నిస్ రికార్డు హోల్డర్‌గా నిలిచాడు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలే నేడు నెలకొన్న శాంతికి పునాది

-- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్



వరంగల్ క్రైం, ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పర్యటనలో భాగంగా తెలంగాణ డీజీపీ శ్రీ సీవీ ఆనంద్, నక్సలిజంపై పోరాటంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు '౧+–ఎజుజు=' పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు సంబంధించిన ఆర్థిక సహాయం, ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకాలు, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్/టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలకు సంబంధించిన ఫిర్యాదులను ఒకే వేదిక ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.

అమరవీరుడి ఉద్యోగ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇప్పటివరకు అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు (+ాం) తదితర సమాచారాన్ని కూడా ఈ పోర్టల్‌లో సమగ్రంగా పొందుపరచనున్నారు. యూనిట్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పర్యవేక్షించి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఈ పోర్టల్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా డీజీపీ క్యూఆర్ కోడ్‌తో కూడిన కుటుంబ కార్డులను అమరవీరుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా ౧+–ఎజుజు= గ్రీవెన్స్ పోర్టల్‌కు వెళ్లి తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చు.

ఈ పోర్టల్‌ను రూపొందించిన ఎస్‌ఐబీ అధికారులు రాష్ట్రంలోని అన్ని యూనిట్లకు వెంటనే సమాచారం అందించి, ఆయా యూనిట్ల పరిధిలోని అన్ని పోలీస్ అమరవీరుల కుటుంబాల నుంచి సమస్యలు, ఫిర్యాదులను సేకరించి, వాటిపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీ ఆదేశించారు.

ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్ మరియు టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన సమస్యలను వివరించారు.

కుటుంబ సభ్యులు తెలిపిన సమస్యలను డీజీపీ సావధానంగా విని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ, వారి సమస్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత ఐపీఎస్ను డీజీపీ ఆదేశించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, తన వృత్తి జీవిత ప్రారంభ దశలో నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో వరంగల్‌లో విధులు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని తెలిపారు.

నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను, ఎదురుకాల్పులు, దాడులు, ఆకస్మిక దాడులు వంటి సవాళ్లను గుర్తుచేస్తూ, నేడు ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలకు పోలీస్ అమరవీరుల త్యాగాలే ప్రధాన పునాది అని డీజీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణకు తమ ప్రాణాల కంటే ప్రాధాన్యతనిచ్చి త్యాగాలు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.

నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం పరిశీలన

అనంతరం నేర సమీక్ష సమావేశానికి వెళ్లే ముందు డీజీపీ సీవీ ఆనంద్ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్న నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత కొనసాగుతున్న పనుల వివరాలను డీజీపీకి వివరించారు.

కొత్త పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా భవనం రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు.

అంతర్గత పరిపాలనా సామర్థ్యం పెంపొందించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి, మెరుగైన నిఘా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు.

కార్యాలయ ప్రాంగణంలో ఉపయోగంలో లేని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగించాలని, కొత్త కార్యాలయ భవనానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని డీజీపీ సూచించారు. ప్రజలకు కార్యాలయం సులభంగా కనిపించేలా, సౌకర్యవంతంగా చేరుకునేలా మెరుగైన ప్రాప్యత, స్పష్టమైన దృశ్యమానత ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐ జీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ రవి, అడిషనల్ ఎస్పీ లు వినోద్, శ్యాం బాబు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే పెద్ది చిత్రపటానికి పూలమాల వేసిన జిల్లా నాయకులు.

ఖానాపురం, ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవలే మృతి చందగ మాజీ ఎమ్మెల్యే పెద్ది చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మల్లెపు శ్రీనివాస్, కోరే సుధాకర్ పూలమాలవేసి నివాళులర్పించి మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూస అశోక్, బంధారపు శ్రీనివాస్, బాలు నాయక్, బాలకిషన్, నాగరాజు, సుమన్, జాటోత్ బాలునాయక్, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ మహేష్ బాబు పుట్టినరోజున అన్నదానం, పండ్ల పంపిణీ




హనుమకొండ టౌన్, ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి) : సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయన అభిమానులు పెద్దమ్మగడ్డలోని 'స్వయంకృషి వృద్ధాశ్రమం'లో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.?వాడిచర్ల ప్రసాద్, ఉప్పుల అనిల్, కాలేరు బాలకృష్ణ, నితిన్‌ల ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు, పాలు, గ్రుడ్లు మరియు బ్రెడ్‌లను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ స్టార్ ?"మహేష్ బాబు తెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ రియల్ హీరో. ఇప్పటివరకు ఏడు వేలకు (7,000) పైగా చిన్నపిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి, ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపిన దేవుడు మహేష్ బాబు."?ఆయన చూపిన సేవా బాటలోనే అభిమానులమంతా నడుస్తూ, ప్రతీ ఏటా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని బొజ్జ భాను పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దేవర సమ్మయ్య, రాచర్ల శ్రీను, మంద రామకృష్ణ, భూక్యా లింగన్న, చిట్యాల బిక్షపతి, బత్తిన ప్రదీప్ గౌడ్, వాసం శివస్వరూప్, బదనపురం సంపత్, దాసరి రమేష్, అంబటిరాజు, అంబటి క్రాంతి, వాలుగుల్ల వరుణ్, బొజ్జ లక్కీ కత్తి మహిపాల్, బొజ్జ మహేందర్ తో పాటు పెద్ద సంఖ్యలో మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా హీరో మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

– పేదలకు పండ్లు, పాలు, గ్రుడ్ల పంపిణీ



దామెర, ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి) : టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ, మహేష్ బాబు – జై కృష్ణ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఊరుగొండ దుర్గంపేట గ్రామాల్లోని పేద ప్రజలకు పండ్లు, పాలు, గ్రుడ్లు మరియు బ్రెడ్లను ఘనంగా పంపిణీ చేశారు. జై కృష్ణ యువసేన జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వేణుగోపాల్, దామెర మండల అధ్యక్షుడు గడ్డం కార్తీక్ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.?ఈ సేవా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...?"సూపర్ స్టార్ మహేష్ బాబు కేవలం వెండితెర పైనే కాకుండా రియల్ లైఫ్‌లోనూ వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి. ఇప్పటివరకు 7,000 మందికి పైగా చిన్న పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి, వారి ప్రాణాలను కాపాడిన నిజమైన 'రియల్ హీరో' మహేష్ బాబు" అని కొనియాడారు.?సమాజ సేవలో మహేష్ బాబు చూపిస్తున్న మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో జై కృష్ణ యువసేన నాయకులు, మహేష్ బాబు అభిమానులు భూక్యా లింగాన్న, ఆఖేలి సునిల్, కోల నవీన్, నూకల రవీందర్, గుజ్జేలి కరుణాకర్, నూకల కభాలి, కరక్కటం మురళి, రవి, మసన, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులందరికీ పింఛన్ మంజూరు చేయాలి.

## ఆగస్టు 15 నూతన పెన్షన్లతో పాటు దివ్యాంగులకు నూతన పింఛన్లు అందజేయాలి.



ఖానాపురం, ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి):తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆగస్టు 15 నుంచి నూతన పింఛన్లను అందజేస్తున్న సందర్భంగా దివ్యాంగులందరికీ నూతన పింఛన్లు ఆగస్టు 15 నుంచి అందజేయాలని దివ్యంగుల జిల్లా అధ్యక్షుడు అడ్డా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని దివ్యాంగుల సమావేశాన్ని దివ్యాంగుల మండల అధ్యక్షుడు మెరుగు శంకర్ అధ్యక్షతన సమావేశమును ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు నెలకు 6వేల పెన్షన్ అందజేస్తామని తెలిపి అధికారంలోకి వచ్చి రెండున్నర ఎందుకు పూర్తి అయిన నేటి వరకు దివ్యాంగులకు 6వేల రూపాయల పెన్షన్ అందించిన దాఖలు లేవని ఒక్క నూతన పెన్షన్ కూడా మంజూరు చేసిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 21 వేల 500 వికలాంగులు నూతన పెన్షన్ లకోసం దరఖాస్తులు చేసుకొని పెండింగ్ లో ఉన్నాయని వీరందరికీ ప్రభుత్వం నూతన పెన్షన్స్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల ఉపాధ్యక్షుడు మద్దూరి రవి,

ప్రధాన కార్యదర్శి లావుడియా రామోజీ, సహాయ కార్యదర్శి ధరావత్ బద్రు, డివిజన్ నాయకులు కోగంటి ప్రభాకర్ రావు, దోనికలా రాములు అన్ని గ్రామాల దివ్యాంగులు పాల్గొన్నరు.

# యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు



మహాదేవపూర్: ఆగస్టు 09(వుదయం ప్రతినిధి):యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు.మహాదేవపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి యువ నాయకులు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతకు అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కం అశోక్, సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, నాయకులు మోతె సంభం గుడాల శ్రీనివాస్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో కొమురం భీం కాలనీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## ఆకుపచ్చ జెండా ఆవిష్కరణ ఆదివాసీ హక్కులపై నినాదాలు



మహాదేవపూర్: ఆగస్టు 09(వుదయం ప్రతినిధి)ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని కొమురం భీం కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, రైతులు, యువకులు, వివిధ కుల సంఘాల నాయకులతోపాటు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆగస్టు 09వతేదిన ఆకుపచ్చని జెండా ఎగరవేసి కొమరం భీం పోరాటాన్ని స్మరించుకుంటారని అన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, ఫారెస్ట్ అధికారులు ఆదివాసీలపై దాడులు ఆపాలని, లేనియెడల దాడికి ప్రతిదాడి చేస్తామని స్పష్టం చేశారు. ఫారెస్ట్ అధికారులు ఆదివాస ప్రజలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఆదివాసులకు పోడు భూములు, పోడు పట్టాలు ఇవ్వాలి అని సోలార్ పంపులు, బోర్ బావులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ నిర్ల ప్రభాకర్,తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడే కుమార్, కాళేశ్వరం దేవాలయం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య, మాజీ ఉపసర్పంచ్ దూనే సమ్మయ్య, వివిధ పార్టీల నాయకులు కోడిపెల్లి చిన్న మల్లయ్య, సెగ్గం శేఖర్, నాగునూరి మొండయ్య, పరిగెల స్రవంతి, శ్రీనివాస్, నగునూరి స్వామి, సోదారి గట్టు పోచయ్య, గణపతి, సంతోష్, భోగి దేవరాజు, పానం సమ్మరాజు, జిముడ లక్ష్మిరాజు, గంగపుత్ర నాయకులు బోగి లచ్చయ్య, బోగిరి కుమారు, బోగిరి మహేష్, జునగారి సంపతి, చిదం పెద్ద సమ్మయ్య, చిదం పోచయ్య, కాలం సమ్మయ్య, కోరితే సాగర్, కోడిపై నాగరాజు, కోడితే సతీష్, బోగిరి రవితేజ, బోగిరి నవీన్, బోగిరి సురేష్, కోరితే రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

– ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుర్కా వెంకటయ్య




కొత్తగూడ ఆగష్టు 9(వుదయం ప్రతినిధి):1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుర్కా వెంకటయ్య అన్నారు.ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను పురస్కరించుకొని కొత్తగూడ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వైపు ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బుర్కా వెంకటయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివాసి ప్రజలకు అత్యంత బలమైన 1/70 చట్టమును రద్దు చేయాలని ఇటీవల కాలంలో ఎర్రం రెడ్డి సత్యనారాయణ తో పాటు 1672 మంది తో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి 1/70 చట్టాన్ని రద్దు కోరుతూన్నా తరుణంలో ఆదివాసి ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని వారు అన్నారు. పోరాడి సాధించుకున్న ఆదివాసి హక్కులను, చట్టాలను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీరు కారుస్తూ, వాటిని సవరిస్తూ ఆదివాసి ప్రజలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టే విధంగా చేస్తుందని అన్నారు,షెడ్యూల్ భూభాగంలో ఉన్న ఆదివాసి ప్రాంతాలలో ఖనిజ సంపదను కొల్లగొట్టుక పోవడానికి సామ్రాజ్యవాద మల్టీనేషన్ కంపెనీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ఆదివాసి ప్రజలను అన్యాయం చేస్తుందని పాలకవర్గ పార్టీలపై మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్నిపోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు పోరాటాల ద్వారానే ఆదివాసి చట్టాలు, హక్కులు సాధించబడతాయని ఆదివాసులంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీశైలం,బూర్కా బుచ్చి రాములు, గట్టి సురేందర్, సతీష్, సువర్ణపాక నరసయ్య, ఈసం సారయ్య, అయిలబోయిన నరేష్, తోలెం నిర్మల, ప్రభాకర్, పూర్ణ చందర్,తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య బస్సు యాత్రకు భువనగిరిలో అపూర్వ స్వాగతం.

## నందనం లో నీరా ప్రాజెక్ట్ ను వెంటనే ప్రారంభించాలి



యాదాద్రి భువనగిరి,వుదయం :కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2 వ తేదీన మానుకోటలో ప్రారంభమైన బస్సు యాత్ర ఈరోజు యాదాద్రి భువనగిరి చేరుకుంది ఈ సందర్భంగా ... ... సెంటర్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు అధ్యక్షతన జరిగిన సభలో రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో అనేక హామీలు ఇచ్చిందని వీటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. నందనములో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాసెసింగ్ ప్లాంట్ కు 8 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వము 2026-27 బడ్జెట్ లో నీరాకు 25 కోట్లు కేటాయించింది. వాటిని విడుదల చేయాలి. నందనంలో టాడి కార్పొరేషన్ కు 5 ఎకరాల భూమి ఉన్నది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయినీరా మరియు తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చు. ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుంది. అందుకని ప్రభుత్వం వెంటనే పనులు పూర్తి చేసి నందనం ప్రాజెక్టును ప్రారంభించాలన్నారు. పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని రమణ అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు. వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు.గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సభలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అశోక్. మద్దెల రాజయ్య. నెమిలే మహేందర్. కోల వెంకటేష్. గాజుల ఆంజనేయులు.. ఎరుకల బిక్షపతి. అంతటి అశోక్. మాజీ సర్పంచులు బిసు చందర్. కోడిమల యాదగిరి. కోల సత్తయ్య .లగ్గాని రమేష్. జిల్లా కమిటీ సభ్యులు ఎరుకల హేమెంధర్ . పంజాల నరసయ్య.పరకాల అంజయ్య. రాంపల్లి సోములు. సీస కృష్ణ గంధ మల్ల ఉపేందర్. పాండవుల లక్ష్మణ్ భత్తిని సత్యనారాయణమారగోని అశోక్. పల్సము స్వామి. కొక్కొండ లింగయ్య. కొంతం లింగయ్య. చెరుకు బాలరాజు కురుమండ్ల ఈశ్వర్. మారగోని శ్రీరామ్మూర్తి. కానుగు భరత్. మచ్చ నరసింహ. మల్లెగోని లక్ష్మయ్య. మరియు బస్సు యాత్ర బృందం సభ్యులు పాల్గొని ప్రసంగించారు.

భువనగిరి కోటపై ఉన్న పాపన్న విగ్రహానికి దండ వేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. పట్టణ పురవీధుల గుండా ప్రయాణించి వినాయక చౌరస్తా సెంటర్లో అమరవీరులకు నివాళు లర్పించారు. అభివందనములతో.. బొలగాని జయరాముల కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. రాష్ట్ర ఉపాధ్యక్షులు

# వేంసూరు మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




సత్తుపల్లి ఆగస్టు 9 (వుదయం నిఘా )వేంసూరు మండలంలో గిరిజన ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంసూరు మండలఅధ్యక్షులు రేగుల రవేష్, అధ్యక్షతనజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల రాధాకృష్ణ ఉపాధ్యక్షులు రేగుల కార్తీక్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, చక్రవర్తి పుచ్చ దివాకర్, పుచ్చ రమేష్, రేగుల రాఘవులు, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ వంగూరు లక్ష్మీ రెండో వర్ధంతి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సత్తుపల్లి ఆగస్టు 9(వుదయం ప్రతి నిధి ) వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ వంగూరు లక్ష్మీ రెండో వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మల్లెల నరసింహారావు మాజీ సర్పంచ్ గాయం రాంబాబు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోట సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు చిన్న వెంకటేశ్వరరావు కొండపల్లి పుల్లారెడ్డి గ్రామఉప సర్పంచ్ గొర్ల సత్యనారాయణ రెడ్డి జంగా వెంకట నర్సారెడ్డి డొక్కా లచ్చయ్య సింగిచాల వెంకటేశు గోపాలకృష్ణ చాట్లగన్నాథం మామిళ్ళ అప్పయ్య స్వింగ్ జరా వెంకటేష్ విడుగుల పాటి పెద్ద దుర్గాయ్య కొంగల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్.

## మార్పు కోసమే జనచైతన్య యాత్రలు: సిపిఐ నేత భాగం.



మధిర, ఆగస్టు 9, వుదయం ప్రతినిధి: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర మరియు మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడుతుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు.

మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.






# స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా కట్టమైసమ్మ సంబరాలు.

మధిర,ఆగస్టు 9, వుదయం ప్రతినిధి: మధిర మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కట్టమైసమ్మ అమ్మవారిసంబరాలను భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మేకపోతులను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు,మహిళలు అమ్మవారికి సారెసమర్పించారు.మహిళలకు గోరింటాకు పెట్టి, పిల్లలతో ఉత్సాహంగానృత్యాలుచేయించారు.నృత్యాలు చేసిన పిల్లలకు బహుమతులుఅందజేశారు.అనంతరం సభ్యులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ కట్ట మైసమ్మ సంబరాలనుఘనంగా జరుపుకున్నారు.అమ్మవారికి వండిన వంటకాలను ముందుగా నైవేద్యంగాసమర్పించి,అనంతరం భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ప్రతిఒక్కరూస్విమ్మింగ్‌లోపాల్గొనాలని,ముఖ్యంగా మహిళలు కూడా స్విమ్మింగ్‌కు వస్తే ఆరోగ్యంగా,ఉత్సాహంగా ఉండవచ్చని స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు సూచించారు.

# కల్లూరు మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు

### విష జ్వరాలతో విద్యార్థులు, వృద్ధులు,మహిళల బెంబేలు!

### పిచ్చిరోట కోసి చేతులు దులుపుకుంటున్న మున్సిపాలిటీ సిబ్బందిపై తీవ్ర విమర్శలు



కల్లూరు,ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి) ?కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీల నిర్వహణ పూర్తిగా అధ్వాన్నంగా తయారైంది. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడ చూసినా మురుకు నిలిచిపోయి, దుర్వాసన వెదజల్లుతోంది.?ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. నిలిచిపోయిన మురికి నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫలితంగా పట్టణంలో విష జ్వరాలు ప్రబలి, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు భయంకరమైన వ్యాధుల బారిన పడి ఆస్పత్రులపాలవుతున్నారు.?అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం?పట్టణంలో ప్రజలు ప్రాణభయంతో అల్లాడిపోతుంటే.. మున్సిపల్ అధికారులు మాత్రం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు అని స్థానికులు మండిపడుతున్నారు.?అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం మానేసి, కేవలం "రొట్ట కోసి'' (చేతులూపుకుంటూ వచ్చి మొక్కుబడిగా తిరగడానికి) ఫోటోలు దిగడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?ప్రధాన డిమాండ్లు:?వెంటనే డ్రైనేజీల శుభ్రత పట్టణంలోని అన్ని మురికి కాలువలను వెంటనే పూడికతీసి, క్లీన్ చేయించాలి.?దోమల నివారణ చర్యలు దోమల బెడదను అరికట్టడానికి సత్వరమే ఫాగింగ్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ మరియు యాంటీ లార్వా మందులు చల్లాలి.?వైద్య శిబిరాల ఏర్పాటు విష జ్వరాల బారిన పడుతున్న ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు (మెడికల్ క్యాంప్స్) ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించాలి.

?బాధ్యులపై చర్యలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నిర్లక్ష్య అధికారులపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి.

# అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు



అశ్వారావుపేట, ఆగస్టు 9 , వుదయం ప్రతినిధి అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలో దనసరి సీతక్క చేతుల మీదుగా కొమరం భీమ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ ,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొనగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు దేశానికి గొప్ప వారసత్వమని పేర్కొన్నారు

అడవిని తల్లిగా భావించి ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానం ఎంతో విశిష్టమైనదని అన్నారు అడవులు కొండలు వాగులు వనరులను కాపాడటంలో ఆదివాసీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారుప్రకృతిని కాపాడుతూ తమ సంస్కృతిని తరతరాలకు అందిస్తున్న ఆదివాసీ సమాజాన్ని అభినందించారుఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారుజల్ జంగల్ జమీన్ కోసం కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు

ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రతి కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరారు ఉన్నత విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారువిద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ విద్యా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారుఆదివాసీ యువత పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై ప్రతి కుటుంబం ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారుపిల్లలకు పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చని అన్నారు తమకు ఉన్న హక్కులు ప్రభుత్వ పథకాల గురించి ప్రతి కుటుంబం తెలుసుకోవాలని సూచించారు భూమి అటవీ హక్కులు ఉపాధి విద్య ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు

ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు రోడ్లు తాగునీరు విద్యుత్ విద్య వైద్యం వంటి సౌకర్యాలు ప్రతి గ్రామానికి అందేలా ప్రతి ఒక్కరూ మరింత కృషి చేయాలని పేర్కొన్నారు

అభివృద్ధి పేరుతో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారుఆదివాసీ భాషలు కళలు నృత్యాలు జానపద సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు

తమ సంస్కృతిని గౌరవించడంతో పాటు ఆధునిక సమాజంతో పోటీపడేలా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు

ప్రకృతి సంపదను కాపాడుతూ జీవనోపాధిని మెరుగుపరుచుకునే మార్గాలను అన్వేషించాలని తెలిపారు అటవీ ఉత్పత్తులకు వినియోగించుకుంటూ యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఆదివాసీ సమాజం తమ హక్కుల కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చైతన్యం, విద్య, ఐక్యతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు

ప్రతి ఆదివాసీ కుటుంబం ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా బలోపేతం కావాలన్నారు

ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పనిచేస్తారని తెలిపారుఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు

ప్రతి ఆదివాసీ కుటుంబంలో విద్య తో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే ఆధునిక అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు

కొమరం భీమ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు. పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిద రోశయ్య కు నివాళు లర్పించిన లింగాల కమల్ రాజు.



మధిర,ఆగస్ట్ 9, వుదయం ప్రతినిధి: మోటమర్రి గ్రామంలో ఆదివారం నాడు జరిగిన బీ.ఆర్.యస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిద వీరబాబు తండ్రి గుడిద రోశయ్య దశదిన కర్మ కార్యక్రమంలో ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వీరబాబు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పారా ప్రసాద్, వేమూరి ప్రసాద్, తాళ్లూరి హరీష్ బాబు, కాకాణి శ్రీను, ఇటికాల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బక్కా కిరణ్ , చిట్టుమోదు శ్రీను, గుడిద స్వామి, మోదుగు సైదులు, కన్నెపోగు సురేష్, మంద నరసింహారావు, ప్యారీ, నాగబాబు, ఉమామహేశ్వర రెడ్డి, రామారావు, చంద్రం సహా పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వంగవీడులో ఘనంగా గంగాలమ్మ బోనాలు పండుగ.



వంగవీడు,ఆగస్టు 09, వుదయం ప్రతినిధి:వంగవీడు గ్రామస్తుల సహకారంతో గంగాలమ్మ బోనాల పండుగను ఆదివారం గంగాలమ్మ సెంటర్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, డప్పు వాయిద్యాల మధ్య గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు.బోనాల వేడుకలతో గంగాలమ్మ సెంటర్ భక్తి, ఉత్సాహంతో కళకళలాడింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతంగా నిర్వహించారు.

# బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 10న ప్రజావాణి రద్దు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి)బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం, ఆగస్టు 10న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సెలవు కారణంగా జిల్లా అధికారులు అందుబాటులో ఉండని నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులపై దరఖాస్తులు సమర్పించేందుకు ఆగస్టు 10న ఐడీఓసీ కార్యాలయానికి రావద్దని సూచించారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

# కారాయిగూడెంలో ప్రభుత్వ బియ్యం పట్టివేత ?



సత్తుపల్లి ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి)పెనుబల్లి మండలంలో సివిల్ సప్లైస్ హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు 30 బస్తాల ప్రభుత్వ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం

పెనుబల్లి మండలం కారాయిగూడెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో సివిల్ సప్లైస్ హైదరాబాద్ ఇన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

గ్రామానికి చెందిన మీనా కుమార్ ఇంటి వద్ద ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా సేకరించి నిల్వ చేస్తున్నారనే సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 30 బస్తాల ప్రభుత్వ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకుని సివిల్ సప్లైస్ ఆర్‌ఐకి అప్పగించినట్లు సమాచారం

బియ్యం నిల్వకు సంబంధించిన వివరాలు, అనుమతులు తదితర అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పూర్తి వివరాలు అధికారుల విచారణ అనంతరం తెలియనున్నాయి.

# గోదావరిఖని లో ముత్యంరాజు గురుస్వామి కి సన్మానం



సూర్యాపేట ఆగస్టు 9 వుదయం ప్రతినిధిపెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లా కమిటీ ఎన్నికల సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. రంగు ముత్యం రాజు గురుస్వామి ని కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టీ వి పుల్లం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర లలో ధర్మ ప్రచార సభ ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప తత్త్వం భక్తుల చేరువకు తీసుకు వెళ్ళాలాని కోరారు. హిందూ దర్మం పరిరక్షనకు ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు కృషి చేయాలన్నారు. నారాయణ తోడ్ లో నిర్వహిస్తున్న ఏ బి ఏ పి అన్నదానం భవన నిర్మాణానికి, అన్నదానం నకు భక్తులు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా తనను సన్మాంచిన పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులకు ముత్యం రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్యాలమ్మ గుడి వద్ద బోనాల పండుగ అభివృద్ధి పనులు

**అన్నారం సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ అభివృద్ధి**



పర్వతగిరి , ఆగష్టు 9 ( వుదయం ప్రతినిధి ):పర్వతగిరి మండలం అన్నారం గ్రామశీ లోని ముత్యాలమ్మ గుడి దేవాలయానికి గ్రామపంచాయతీ నిధులతో సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ అభివృద్ధి పనులను చేపట్టారు.. ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ మాట్లాడుతూ బోనాల పండుగ సమీపిస్తున్నందున గ్రామ పంచాయతీ నిధులు సుమారు ఏడు లక్షల రూపాయలు వెచ్చించి గుడి వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గాడి పెల్లి శేషయ్య, మల్లయ్య , అజయ్ కుమార్ , భార్గవ్ , సంపత్ ,రాజబాబు ,పవన్ కళ్యాణ్, రామచందర్, సంతోష్ రాపోలు రవీందర్ ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, ఆగష్టు 09 (వుదయం ప్రతినిధి) :

ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలి

**మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా ఉంది: మంత్రి సీతక్క**

**మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 09 (వుదయం ప్రతినిధి)ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలు పూర్తయిన భవనాలను ప్రారంభించారు. అశ్వారావుపేటలోని గిరిజన విద్యా వికాస కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌డీఎఫ్ 2025--26 నిధులతో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్‌వాల్ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట మండలం మారెప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీపురుగూడెంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన స్వయం శక్తి గ్రామ మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన పాయం రమాదేవి తదితరుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

దమ్మపేట మండలం నాచారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.కోటి అంచనా వ్యయంతో నాచారం సీసీ రోడ్డు నుంచి పల్లె ప్రకృతివనం, సీతారాంపురం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. నాగుపల్లి గ్రామంలో కేరళ తరహాలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించి, చిన్నారులకు కల్పిస్తున్న మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులకు ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

నాగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సేవలను పరిశీలించారు.

**మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగిన ఇందిరాగాంధీని దేశం ‘ఉక్కు మహిళ’గా గుర్తించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రతి మహిళ కష్టాలను అధిగమించి ఉక్కు మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని సూచించారు. ఐక్యత, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.

**రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు.

రుణాలను వృథా చేయకుండా ఆదాయం వచ్చే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. కారం పొడి, పసుపు, మామిడి ఆధారిత ఉత్పత్తులు, కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిన్నతరహా యంత్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టవచ్చన్నారు. స్థానికంగా లభించే వనరులను ఆదాయ వనరులుగా మలచుకుని, ఉత్పత్తులకు స్థానిక మార్కెట్‌తో పాటు హైదరాబాద్ తదితర పట్టణాల్లో మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామాల్లోని పేదలు, నిరుపేదలు, వితంతువులు, వికలాంగులు, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి అర్హులైన వారికి ఆసరా పింఛన్లు అందేలా మహిళా సంఘాలు సహకరించాలని మంత్రి కోరారు.

**మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాల పెంపు**

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సీతక్కకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంక్షేమ కార్యక్రమాల అమలులో మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.

గతంలో డ్వాక్రా మహిళలు చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. వడ్డీలేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, వివిధ ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

అశ్వారావుపేటలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దమ్మపేటలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాలకు వచ్చే ప్రజలకు మహిళా సంఘాల ద్వారా సేవలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమాల కోసం అశ్వారావుపేట మండలానికి రూ.30 కోట్లు, ములకలపల్లి, అనపర్తిపల్లి, చంద్రకొండ ప్రాంతాలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు.

**మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరుల కల్పన**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిర్మిస్తున్న 357 ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించేందుకు చేపడుతున్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాలలకు అవసరమైన కుట్టు పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకున్నామని, ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన చెల్లింపులు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని వివరించారు.

ఐడీఓసీ క్యాంటీన్ తరహాలో ఇతర పట్టణ ప్రాంతాల్లోనూ మెప్మా సహకారంతో మహిళా సంఘాలకు ఆదాయ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక వనరుల ఆధారంగా స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

ములకలపల్లి ప్రాంతంలో మహిళా సంఘాలు తమ వాటా నిధులతో స్థలాలు కొనుగోలు చేసి భవనాలు నిర్మించేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేందుకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను శాఖల సమన్వయంతో వేగవంతంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ అంకిత్ తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో డీఆర్‌డీఓ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు


**లక్ష పత్రి పూజ రద్దు - వరలక్ష్మి వ్రతం, మహాలింగార్చన యథావిధి**





మహాదేవపూర్: ఆగస్టు 09(వుదయం ప్రతినిధి):శ్రావణమాసాన్ని పురస్కరించుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 03వతేది నుండి 11 వతేది వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ, ఈఓ మహేష్ ఆదివారం తెలిపారు. శ్రావణమాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో చైర్మన్, ఈఓ, ధర్మకర్తలు, ఎక్స్‌అఫీషియో సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.పూజలు, భక్తుల రద్దీ, ఆలయ పరిసరాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. శ్రావణమాసంలో నిర్వహించే లక్ష బిల్వార్చన - లక్ష పత్రి పూజలను ఈసారి రద్దు చేసిన్నట్లు తెలిపారు. ఆదిముక్తేశ్వర స్వామి ఆలయ ప్రదేశం చిన్నగా ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున అక్కడ నిర్వహించే పూజలను ఈ సంవత్సరం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు దేవస్థానం సూచనలు పాటించాలని కోరారు. అలాగే సరస్వతి ఘాట్ వద్ద ఎలాంటి పూజలు నిర్వహించకూడదని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రావణమాసం రెండో శుక్రవారం 21 వతేది న ప్రతి ఏటా నిర్వహించే వరలక్ష్మి వ్రతాలను ఈసారి కూడా నిర్వహించనున్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.శ్రావణమాసంలో వచ్చే మాస శివరాత్రి 09వతేది మహాలింగార్చన పూజలు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.సమావేశం అనంతరం చైర్మన్, ఈఓ, ధర్మకర్తలు ఆలయంలో జరుగుతున్న కూల్చివేత పనులను పరిశీలించారు. పునర్నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులు సురక్షితంగా, నాణ్యతా ప్రమాణాలతో కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్‌అఫీషియో సభ్యుడు పనీంద్ర శర్మ, ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, శ్యామ్‌సుందర్, పద్మ, ప్రశాంత్‌రెడ్డి, మంచినీళ్ల దుర్గయ్య, సుంకరి సీతయ్య, అశోక్, నర్సయ్య, కె. సత్తయ్య, కుమారస్వామి తదితరులు.పాల్గొన్నారు.

# దర్గా ఉర్సు షరీఫ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు ఎమ్మెల్యే నాయిని, పీఠాధిపతి కుసూర్ పాషా




కాజీపేట: ఆగస్టు 9 (వుదయం ప్రతినిధి):ప్రసిద్ధ కాజీపేట హజ్రత్ సయిద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, నీటి సరఫరా, విద్యుత్, వైద్య శాఖల సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.?భక్తులకు దర్గాలో రూ.40 లక్షలతో తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా, రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేశారు. ఆరు రోజుల పాటు దాదాపు 30 వేల మంది భక్తులకు నాలుగు వైపులా లంగర్ (అన్నదానం) సౌకర్యం కల్పిస్తున్నారు.?ఈ సందర్భంగా సూఫీ ప్రముఖులు, బ్రాహ్మణులు, ఉలమాల భాగస్వామ్యంతో ‘అహ్లెబైత్ సందేశం మానవత్వం కోసం’ అనే ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు.?రేపు ముఖ్య నేతల రాక: ఉర్సు వేడుకల్లో భాగంగా రేపు సాయంత్రం జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌లతో పాటు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.?భక్తులందరూ శాంతి, సోదరభావంతో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని బియాబాని ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే నాయిని, పీఠాధిపతి కుసూర్ పాషా కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ అబుబక్కర్ 48 డివిజన్ అధ్యక్షులు సింగారపు రవి ప్రసాద్ పి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును కలసిన ఎన్ హెచ్ ఎం నాయకులు.



ధర్మసాగర్ 09( వుదయం ప్రతినిధి)ఎన్‌హెచ్‌ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు ని కలిసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న సుమారు 17,000 మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ప్రధాన సమస్య అయిన రెగ్యులరైజేషన్ అంశాన్ని ప్రత్యేకంగా ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం విభాగంలో సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా అర్హత కలిగిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రభుత్వం వీలైనంత త్వరగా ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.


అలాగే మంగళవారం, 11 ఆగస్టు 2026న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న రాష్ట్రవ్యాప్త శాంతియుత మహా ధర్నాకు సంఘీభావం తెలిపి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని శ్రీ తన్నీరు హరీష్ రావు ని కోరడం జరిగింది.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రెగ్యులరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు, రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు ఉద్యోగులకు సంబంధించిన ఇతర పెండింగ్ డిమాండ్లను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు గత అనేక సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత, న్యాయమైన సర్వీస్ ప్రయోజనాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎన్‌హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.ముఖ్య డిమాండ్ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ --- ఉద్యోగ భద్రతకు శాశ్వత పరిష్కారం.

## ఆగస్టు 9- న “వరల్డ్ ఇండీజనస్ పీపుల్ డే అంటే ఎస్టీ ల కోణంలో ఆదివాసు ల దినోత్సవం అని కాదు అర్థం. ఈ దేశ మూల వాసులైన 100 కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీ లందరి జన్మదినోత్సవం.

**డా విశారదన్ మహారాజ్**




చెన్నారావుపేట ఆగస్టు. 9 (వుదయం ప్రతినిధి)నేడు ఆగస్టు 9 న. ప్రపంచ మూలవాసుల స్వదేశీయుల దినోత్సవంఎవరు ఆ.మూలవాసులైన ప్రజలు .? భూమాత గర్భాన్ని చీల్చుకొని పుట్టిన భూమి పుత్రులు, ఈ దేశ స్థానిక ఆది మూలవాసులు, ఈ దేశ నాగరికత నిర్మాతలు,మొట్ట మొదట రాజ్యాలని ఏలిన రాజులు,న్యాయం, ధర్మం సమానత్వం తో,మాతృస్వామిక వ్యవస్థతో. నాగరిక సమాజాన్ని నిర్మించిన ప్రకృతి బిడ్డలు. వారే. ఈ బీసీ,ఎస్సీ,ఎస్టీ లైన ఇండీజనస్ ప్రజలు. ఆదివాసీలు..అంటే ఎస్టీ.లు కాదు. ఆది వాసి అంటే ఈ భూమి పై మొట్ట మొదటి నివాసం ఏర్పరచుకున్న స్థానికులు అని అర్థం. అందుకే వీరు ఈ దేశానికి,ఈ భూమి కి యజమానులు. ఈ మూలవాసుల పై యుద్ధం చేసి వారిని ఓడించి, బానిసలు గా మార్చుకొని ఈ అగ్రవర్ణాలు అధికారానికి వచ్చారు. ఈ మొత్తం చరిత్రని,సంస్కృతిని మనమంతా స్మరించుకుని ..భవిష్య సంకల్పాన్ని ఏర్పర్చు కోవడానికి కావాల్సిన ప్రేరణ పొందటాని కే (ఈ ఇండిజినస్ డే) ఈ మూల వాసుల దినోత్సవం. భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ఆది,మూల వాసులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ లు తిరిగి తమ రాజ్యాన్ని,కల్చర్ నీ నిర్మించుకోవడానికి స్ఫూర్తి గా ఈ రోజు నీ సృష్టించారు ఆదివాసి దినోత్సవం అంటే. ఎస్టీ లది కాదు, మన దేశం లోని వంద కోట్ల పైన వున్న బీసీ,ఎస్సీ, ఎస్టీ మూలవాసులందరిది .అందుకే .అందరికీ మూలవాసుల( ఇండీజనస్) దినోత్సవ శుభాకాంక్షలు.ఇక నుండి ఈ ఇండిజెనస్ డే నీ మనదేశం లో “మూల వాసుల దినోత్సవం గా బీసీ,ఎస్సీ,ఎస్టీ ల మంతా ఘనంగా జరుపుకుందాం.

